# LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING

(An Autonomous Institution since 2010)

Approved by AICTE, New Delhi and Permanently Affiliated to JNTUK, Kakinada

L.B. Reddy Nagar, Mylavaram, NTR District, Andhra Pradesh - 521230

## *DEPARTMENT OF NATIONAL SERVICE SCHEME*

**Name of the program :** Blood Donation camp

**Date:** 29-10-2024

**Venue: Servey Lab,** LBRCE, Mylavaram.

**Total no.of Donors:** 69

**Activity Report**

NSS Unit of LBRCE initiated Blood Donation for Faculty and Staff during October 29, 2024. The college NSS Unit along with student volunteer's initiated blood donation camp at LBRCE. Dr. K. Appa Rao Principal and Dr. Achutta Babu, the Admin Director, Andhra Hospitals inaugurated the Event. Dr. B Siva Hari Prasad, NSS Programme Officer addressed the gathering and conveyed the precautionary measures after donation of blood. The college NSS unit along with Andhra Hospitals have taken initiative for blood donation. NSS Programme Officer, Dr. B Siva Hari Prasad coordinated with all department NSS in charges to make this programme a grand success. A total of 63 students have donated the blood and showed their kindness for blood required people.

**Snapshots of the Program**




**Dr. K. Appa Rao Principal and Dr. Achutta Babu, the Admin Director, Andhra Hospitals inaugurated the Event**

**Press Clippings:**

## రక్తదానం ప్రాణదానంతో సమానం - డా.కె.అప్పారావు

● యల్.బి.ఆర్.సి.ఈ లో యన్.యస్.యస్.యూనిట్ మరియు

ఆంధ్రా హాస్పిటల్ వారి సౌజన్యంతో రక్త దాన శిబిరం



**మైలవరం,అక్టోబరు 29 (వార్తాప్రభ)** :రక్తదానం ప్రాణదానంతో సమానం అని యల్.బి.ఆర్.సి.ఇ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు.కళాశాలలో మంగళవారం కళాశాల యన్.యస్.యస్.యూనిట్, ఆంధ్రా హాస్పిటల్ భవానీపురం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ను ప్రిన్సిపాల్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యార్థిని, విద్యార్థులు రక్తదానం చేయటం వల్ల ఆపదలో ఉన్న వారిని, పేద వారిని ఆదుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతులుగా వున్న యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్త దానంలో ఉన్న అపోహలను తొలగిం చుకొని రక్తదానం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహి స్తున్నందుకు యల్.బి.ఆర్.సి.ఇ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్, ఎల్.నరేంద్ర, ఎస్.ఉమా మహేశ్వర రెడ్డి లను మరియు విద్యార్థు లను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అభినందించారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్త దానం చేయడం వలన ఆరోగ్యానికి మంచిదన్నారు. అలాగే మన శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి కావడానికి ఉపయోగపడుతుం దన్నారు.ఆంధ్రా హాస్పిటల్ డైరెక్టర్ డా.అచ్యుత బాబు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు రక్తం త్వరగా ఉత్పతి అవటానికి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.కళాశాల యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన వారికి, ఆస్పత్రి లో వివిధ కారణాల వలన చికిత్స పొందుతున్న వారికి తమ కళాశాల యన్.యస్.యస్.యూనిట్ ద్వారా ఎల్లవేళల సహాయం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా కొనసాగిస్తామ ని తెలిపారు.ఈ కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ ఎమ్.శ్రీనివాసరా వు పాల్గొన్నారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో యన్.యస్.యస్.యూనిట్, ఆంధ్రా హాస్పిటల్ వారి సౌజన్యంతో రక్త దాన శిబిరం





**మైలవరం, (వాస్తవ నయనమ్):** రక్తదానం ప్రాణదానంతో సమానం అని యల్.బి.ఆర్.సి.ఇ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు తెలిపారు.ది.29-10-2024 మంగళవారం కళాశాల యన్.యస్.యస్.యూనిట్, ఆంధ్రా హాస్పిటల్, భవానీపురం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ విద్యార్థిని, విద్యార్థులు రక్త దానం చేయటం వల్ల ఆపదలో ఉన్న వారిని, పేద వారిని ఆదుకోవచ్చని తద్వారా వారి జీవితంలో వెలుగులు నింపవచ్చని ఆరోగ్యవంతులుగా వున్న యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్త దానానికి ముందుకు రావాలని తెలిపారు అలాగే స్వచ్ఛందంగా రక్త దానం చేయటం వల్ల ప్రమాదాలలో ఉన్న వారి జీవితానికి తిరిగి పునర్జన్మను ప్రసాదించవచ్చని రక్త దానంలో ఉన్న అపోహలను తొలగిం చుకొని రక్తదానం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్త దానం చేయడం వలన ఆరోగ్యానికి చాలా మంచిది అలాగే మన శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి కావడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఆంధ్రా హాస్పిటల్ డైరెక్టర్ డా.అచ్యుత బాబు , భవానీపురం బ్రాంచి విద్యార్థిని, విద్యార్థులకు రక్తం త్వరగా ఉత్పతి అవటానికి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. కళాశాల యన్.యస్. యస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివహరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన వారికి, ఆస్పత్రిలో వివిధ కారణాల వలన చికిత్స పొందుతున్న వారికి తమ కళాశాల యన్.యస్. యస్.యూనిట్ ద్వారా ఎల్లవేళల సహాయం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో 70 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు.

ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ ఎమ్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈరక్తదాన శిబి రాన్ని నిర్వహించినందుకు యల్.బి.ఆర్.సి.ఇ., యన్.యస్. యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్, ఎల్.నరేంద్ర, ఎస్.ఉమామహేశ్వర రెడ్డిలను మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అభినందించారు.

7 వాస్తవ న

**Dr. B Siva Hari Prasad**
**NSS Programme Officer**

**Dr. K.Appa Rao**
**Principal**